بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 28.03.2025 (Telugu)**

# రమజాన్ ముగింపు సందర్భంగా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం విజ్ఞానపూర్వక ఉపదేశాల ఆధారంగా జమాఅత్ సభ్యులకు విలువైన ఉపదేశాలు

హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 28.03.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ.
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ. اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. الرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ. إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ
نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ. صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّيْنَ.

---

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

ఈ సారి రమజాన్‌ను జరుపుకొను అవకాశం అల్లాహ్ తఆలా మనకు అందించెను. మనలోని అధికులకు ఉపవాసాలు ఉండుటకు, ప్రార్థనలు చేయుటకు అనుగ్రహించుట అల్లాహ్ తఆలా ఉపకారమే. కేవలం రమజాన్‌లో ఉపవాసాలు ఉండడం, ప్రార్థనలతో మన ఉద్దేశం పూర్తి కాదనే విషయాన్ని కూడ మనం గ్రహించవలెను. మీరు శాశ్వతంగా నా ఆరాధకులుగా మారాలని కూడ అల్లాహ్ తఆలా మమ్ములను ఆదేశించెను. కావున ఈ రమజాన్‌లో ఎవరికైతే ప్రార్థనలు చేసే అనుగ్రహం లభించిందో ఆయా పుణ్యములను కొనసాగించుట ఇప్పుడు వారి బాధ్యత. ఇందుకు దుఆతో పాటు కృషి కూడ చేయండి.

ఇమజాన్ ఏ విధంగా ముఖ్యమో అలాగే ప్రతి నమాజ్, జుమా కూడ ముఖ్యమే. రమజాన్ చివరి జుమా అయినందుకు శుభప్రదమనే విషయం సమంజసం కానే కాదు. ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను అల్లాహ్ తఆలా పంపి, వారిని విశ్వసించే అనుగ్రహం మనకు కల్పించాడు. ఒక మంచి విశ్వాసి ఎలా కాగలమో, మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మంచి అనుయాయునిగా ఎలా ఎదగగలమో వారు (అ) మనకు బోధించారు. వారు (అ) ఒక సందర్భంన ఇట్లు ఉపదేశించారు. నేను అనేకసార్లు నా జమాఅత్‌కు చెప్పాను. నాతో మీరు చేసిన బైఅత్‌ను మాత్రమే నమ్ముకొని ఉండకండి. దీని వాస్తవికత వరకు చేరుకోనంత వరకు మోక్షం లేదు. అభిమాని స్వయంగా ఆచరించని యెడల గురువు మంచితనం అతనికి ఎలాంటి లబ్ది కలిగించదు. ఇట్లనిరి. కిష్తి నూహ్ (నూహ్ నావ) అనే పేరుతో నేనొక పుస్తకాన్ని రచించాను. ఈ పుస్తకాన్ని పదే పదే పఠించండి. అల్లాహ్ తఆలా ఇట్లనెను. పవిత్రుడైన వ్యక్తి సఫలమగును. దీనిని పాటించినప్పుడే లాభము కలుగును. మేము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాజీకులమని వేలాది దొంగలు, వ్యభిచారులు, దుష్కార్యులు, తాగుబోతులు, దుష్టులు ప్రకటన చేస్తారు. కాని వాస్తవ జీవితంలో వారలా ఉన్నారా? మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాజీకులమనే హక్కు వారికి ఉన్నదా? లేనే లేదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను పూర్తిగా ఆచరించినవారే సమాజీకులనబడుతారు.

వారు అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ జమాఅత్‌లో చేరినచో దీని బోధనను ఆచరించండి. జమాఅత్‌లో

ప్రవేశించిన తర్వాత కష్టాలు కూడ వస్తాయి. కష్టాలు రానిచో పుణ్యం ఎలా లభిస్తుంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో 13 సంవత్సరల వరకు దుఃఖాలను భరించారు. ఆ కాలంలోని బాధలు ఎలా ఉండేవో మీకు తెలియనే తెలియదు. కష్టాలు ఎదురవుతాయనే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు, అనుచరులకు ఈ కష్టాలు ఎదురైనప్పుడు కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహనం పాటించాలని బోధించిరి. దీని ఫలితం ఎలా వెలువడినది? దీని ఫలితంగా చివరికి శత్రువు నాశనమయ్యెను. ఈ దుష్టులు అప్పుడు మీకు కనిపపించ కుండా అంతమైనట్లు మీరు చూచెదరు. ఈ జమాఅత్‌ను ప్రపంచంలో వ్యాపింపజేయుటకు అల్లాహ్ తఆలా సంకల్పించాడు. మిమ్ములను కొద్దిగా ఉన్నారని చూసి వీరు మిమ్ములను ఇబ్బందికి గురి చేస్తున్నారు. కాని జమాఅత్ పెరిగినప్పుడు వీరు స్వయంగా మౌనం పాటింతురు. ఇదే సూత్రం ప్రపంచంలో కొనసాగుతుంది. ప్రవక్తల పక్షముల చరిత్రను మేము ఇలాగే చూశాము.

హుజూర్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఓర్పు కూడ ఒక ప్రార్థనయే. మన జమాఅత్ (సంస్థ)కు దేవుని సహకారం ఉంది. కష్టంను భరించినచో విశ్వాసం దృఢమగుతుంది. ఓర్పు లాంటి మరో విషయం లేదు. నిష్టాపరత, దైవభక్తి గురించి ఉపదేశిస్తు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఆరంభంలో ఇస్లాంను స్వీకరించినవారు సహనం పాటించాల్సిన అవసరముంటుందని చరిత్ర ద్వారా తెలుస్తుంది. అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ ఈ కాలాన్ని ఎదుర్కొన్నారు. మానవుడు దైవభక్తిని అవలంభించినప్పుడు అల్లాహ్ తఆలా అతని కొరకు ద్వారాలను తెరుస్తాడు. ఇలాగే వారు అలైహిస్సలాం ప్రజా హక్కుల గురించి ఇట్లనిరి. పరస్పరం కలిసి మెలిసి కూర్చోండి, మీరు పరస్పరం ఎంతగా అభిమానించుకుంటారో అంతగానే అల్లాహ్ తఆలా మిమ్ములను ప్రేమిస్తాడు. మరొక చోట ఉపదేశిస్తు వారు అలైహిస్సలాం ఇట్లనిరి. ప్రతి చోట దుర్మార్గం, నిర్లక్ష్యం, చెడు గాలి వీస్తున్న వేల నిష్టాపరత, దైవభక్తిని అవలంభించుట మన సంస్థకు అనివార్యం.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. దుష్టత్వం వైపునకు తీసుకెల్లుటకు ఉపయోగించబడని ఏ మార్గం ఇప్పుడు మిగిలింది? ఇటువంటి కాలంలో ఆయా పాపముల నుండి దూరముండుటకు ప్రయత్నించుట మన బాధ్యత. ఇట్లనిరి. దైవభక్తి అనేది కేవలం నోటితో లభించే విషయం కాదు. షైతాన్ మోసం చేస్తాడు. నిష్టాపరులకు వాస్తవం తెలుస్తుంది. తద్వారా మానవుని బలహీనత అర్థమవుతుంది. నిష్టాపరులు అడుగడుగున ఎంతో జాగ్రత్త వహించవలసి ఉంటుంది. సర్వశక్తులకు మూలం అల్లాహ్ అని మానవునికి నమ్మకం ఉన్నప్పుడే ఇది సాధ్యమగుతుంది. నిష్టాపరునికి అనివార్యమైన విషయమేమనగా పెద్ద పెద్ద పాపాలు అనగా వ్యభిచారం, దొంగతనం, హక్కుల ఉల్లంఘున, దర్శనం, గర్వం, అహంకారం, లోభితనంను పూర్తిగా వీడుట, చెడు అలవాట్ల నుండి దూరముండడంతో పాటు ఉత్తమ సద్గుణాలలో ప్రగతి సాధించ వలెను. అనగా దుర్గుణాలను వీడి సత్ప్రవర్తనలను కలిగించుకొనుటయే నిజమైన నిష్టాపరత అనబడును.

సత్కార్యాలలో ముందడుగు వేయుటకు మరికొన్ని విషయాలు అనివార్యం. అనగా ప్రజలతో మంచిగా వ్యవహరించడం, సద్గుణాలను ప్రదర్శించడం, సానుభూతితో వ్యవహరించడం, అల్లాహ్ తఆలా పట్ల స్వచ్ఛమైన విశ్వాసం, సత్యంను చూపడం అనే విషయాలతోనే మానవుడు నిష్టాపరుడు అనబడును. హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) ఇట్లనిరి. ఇటువంటి ప్రజలకు అల్లాహ్ తఆలా స్వయంగా రక్షకుడవుతాడు.

ఎందుకనగా అల్లాహ్ తఆలా స్వయంగా ఇట్లు తెలిపెను. వారికి ఎలాంటి దుఃఖముండదు, వారికెలాంటి బాధ కలుగదు. మరొక చోట వారిట్లనిరి. అతడు సత్కార్యులకు సంరక్షకునిగా ఉంటాడు. హుజూర్ అలైహిస్సలాం ఇట్లనిరి. తమ హృదయాలలో అల్లాహ్ తఆలా ప్రేమ, వైభవాన్ని కొనసాగించండి. ఇందుకు నమాజ్‌ను మించిన విషయం మరొకటి లేదు. అల్లాహ్ తఆలా ఆస్థానంలో సత్కార్యాలను అర్పించుట, అతని హక్కు చెల్లించుటయే అసలు విషయం. ఇందుకు అన్నింటిని మించిన విషయం నమాజ్. ఇట్లనిరి. మనం రమాజన్‌ను గడుపుకున్నాము, నమాజులను సలిపినాము, సత్కార్యాలను చేశాము. అల్లాహ్ తఆలా కరుణను ఆకర్షించుటకు ఇకముందు రమజాన్ తర్వాత వీటిని కొనసాగించుట అనివార్యం. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఉపవాసాలు ఒక సంవత్సరం తర్వాత వస్తాయి. జకాత్ ఆర్థిక స్థోమత గల వారు చెల్లించాల్సి ఉంటుంది, అది కూడ ఒక పుణ్యమే. కాని ప్రతి వ్యక్తి ఐదు పూటల నమాజ్ సలుపవలసి ఉంటుంది. దీనిని ఎట్టి పరిస్థితిలో వదలకూడదు. తాను కోరినచో ఇప్పుడే స్వీకరించగల శక్తిమంతుని ఆస్థానంలో నిలిచి ఉన్నాననే భావనతో నమాజ్‌ను పదే పదే చదవండి.

హుజూరె అలైహిస్సలాం ఇట్లనిరి. మన జమాఅత్ సభ్యుల విశ్వాసం పెరగవలసిన అవసరమున్నది. అల్లాహ్ తఆలా పట్ల నిజమైన నమ్మకం, జ్ఞానం కలుగవలెను, సత్కార్యాలలో అలసత్వం, సోమరితనం ఉండకూడదు. ఎందుకనగా అలసత్వమున్నచో వుజూ చేసుకొనుట కూడ ఆపదయే అనిపిస్తుంది. ఇక తహజ్జుద్ ఎక్కడ చదవగలడు. సత్కార్యాల కొరకు శక్తి కలుగనిచో, పుణ్యములలో ముందడుగు వేయుటకు ఉత్సాహం లేకున్నచో మాతో సంబంధం కలిగి ఉండడం నిరుపయోగమే. ఇట్లనిరి. మా బోధనను తమ కార్యాచరణగా చేసుకొని, తమ ధైర్యం, కృషి మేరకు ఆచరించిన వారే మా జమాఅత్‌లో చేరినవారవుతారు. ఈ జమాఅత్‌ను ఒక ప్రత్యేక జమాఅత్‌గా తీర్చిదిద్దాలని అల్లాహ్ తఆలా నిర్ణయించెనని కేవలం పేరు పెట్టుకొని బోధన ప్రకారం ఆచరించనివారు గుర్తుంచుకోవలెను. ఎవ్వరైనా సరే కేవలం పేరు వ్రాయించుకొని జమాఅత్‌లో ఉండలేరు. కావున బోధించిన ప్రకారం తమ కర్మలను మార్చుకోండి. ఇట్లనిరి. కర్మలు రెక్కల వలె ఉంటాయి. కర్మలు లేనిదే మానవుడు ఆధ్యాత్మికంగా ఉన్నతి స్థాయికి ఎగురలేడు. దేవుణ్ణి ప్రేమించుట అంటే ఏమిటి? హుజూర్ (అ) ఇట్లనిరి. తమ తల్లిదండ్రులు, తమ భార్య, తమ సంతానం, తమ మనసు కంటే ఎక్కువ ప్రాధాన్యత అల్లాహ్ తఆలా ప్రీతికి ఇచ్చుటయే దీని అర్థం. అందుకే అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు సూచించెను. తమ తండ్రులను స్మరించుకున్నట్లే లేద అంతకు మించి ప్రేమానురాగాలతో అల్లాహ్ తఆలాను స్మరించండి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ రమజాన్‌లో మనం ఉత్తమ సద్గుణాలు, ప్రార్థనల వైపు దృష్టి సారించాం. దీనిని సంవత్సరమంతా కొనసాగించవలెను. ఈ ప్రయత్నం రమజాన్‌తో ముగిసిపోకూడదు. సంవత్సరం అంతా కొనసాగించవలెను. ఈ కృషిని సంవత్సరమంతా కొనసాగించినప్పుడే మన నిజమైన జన్మ ఉద్దేశమును మనం పొందగలం. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ప్రాపంచీకుల వలె ఉన్నచో దానితో ఎలాంటి లబ్ది కలుగదు. మీరు నా హస్తంన పశ్చాత్తాపం వ్యక్తపరిచారు. నా హస్తంన పశ్చాత్తాపం వ్యక్తపరచుట అంటే ఒక మృత్యువును ఆశిస్తుంది. తద్వారా మీరు ఒక నూతన జీవితం, మరొక క్రొత్త జన్మను పొందుతారు. హృదయపూర్వకంగా బైఅత్ చేయనిచో దాని ఫలితం

వెలువడదు. నా బైఅత్ ద్వారా దేవుడు మనస్ఫూర్తిగా అంగీకరించాలని ఆశిస్తున్నాడు. ఎవరైతే నన్ను హృదయపూర్వకంగా స్వీకరిస్తారో, తమ పాపాల నుండి నిజమైన పశ్చాత్తాపం వ్యక్తపరుస్తారో క్షమాగుణ ప్రపూర్ణుడు, కారుణ్యమూర్తి అయిన దేవుడు అతని పాపాలను తప్పక క్షమిస్తాడు. అతడు ఇప్పుడే తల్లి కడుపు నుండి బయట పడ్డట్లు మారుతాడు. అప్పుడు దేవదూతలు అతణ్ణి రక్షిస్తారు. ఒక గ్రామంలో ఒక పుణ్యాత్ముడు ఉన్నచో అతని పుణ్యం వలన, అతని వల్లన ఆ గ్రామాన్ని నాశనం కాకుండా అల్లాహ్ తఆలా రక్షిస్తాడు. కాని ఆపద వచ్చినప్పుడు అది అందరిపై పడుతుంది. అయినను ఏదో ఒక రకంగా దేవుడు తన దాసులను రక్షిస్తాడు.

ఖుత్బా మిగింపులో హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రపంచ పరిస్థితుల వలన మనం తమను తాము, తమ సంతానంను, ప్రపంచంను రక్షించుకొనుటకు ప్రయత్నించినట్లే ప్రపంచంలో దైవ ఏకత్వంను స్థాపించుటకు కృషి చేయవలెను. ప్రపంచంను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం నీడన తీసుకొని వచ్చుటకు ప్రయత్నించవలెను. ఇందుకు మనం మనలో ఒక ప్రత్యేక శాశ్వత మార్పు కలిగించుకోవలెను. శాశ్వత దుఆలను తమ జీవితంలో భాగంగా చేసుకోవలెను. తద్వారా మనం తమను తాము రక్షించుకోవచ్చును, ప్రపంచంను కూడ రక్షించవచ్చును. ఎందుకనగా ప్రపంచం ఎంతో వేగంగా వినాశనం వైపు వెల్తుంది. అల్లాహ్ తఆలా కోరిచనో ప్రపంచ సవరణకు తగిన ఏర్పాట్లు చేయవచ్చును. వారి హృదయాలలో మార్పు కలిగించవచ్చును. తద్వారా వారు వినాశనం నుండి తప్పించుకోగలరు. వినాశనం రావలసి వచ్చినను అల్లాహ్ తఆలా విశ్వాసులను, విధేయులను దాని నుండి రక్షించుగాక! దీని నుండి తప్పించుకొనుటకు అల్లాహ్ తఆలా శుభం మనంపై పడే విధంగా తమ కర్మలను మంచిగా మార్చుకోవలెను. మన ప్రార్థనలను ఎలా సజీవంగా ఉంచుకోవాలో, ఎలా అల్లాహ్ తఆలాతో సంబంధం ఏర్పరచుకోవాలో, ఎలా మనం దైవభీతిని అవలంభించాలో, ఎలా మనం ఉత్తమ సద్గుణాలను ప్రదర్శించాలో, ఎలా మనం ప్రపంచంలో దైవ ఏకత్వంను స్థాపించాలో, ఎలా వినాశనం నుండి మనం ప్రపంచంను రక్షించాలో, ఎలా మనం తమను తాము వినాశనం, దాడుల నుండి తప్పించుకోవాలో మనకు సరియైన అవగాహన కలుగుగాక! ఇలా జరిగినప్పుడే, మనలో ఈ భావం ఏర్పడినప్పుడే మనం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ హక్కును కూడ చెల్లించినవారం కాగలం. తద్వారా ఈ రమజాన్ మనకు శుభాలను అందించును. అల్లాహ్ తఆలా తన దయానుగ్రహాలను ప్రసాదించుగాక! మరల రమజాన్ వచ్చేంత వరకు పూర్తి సంవత్సరంలో మనం అల్లాహ్ తఆలా ప్రార్థన హక్కులను చెల్లించువారం అగుదుము గాక! అతని దాసుల హక్కులను కూడ చెల్లింతుము గాక! ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*